మార్కెట్ ముఖద్వారంలో నిలిచిన బురద నీరు





దుర్వాసన వస్తున్న కుళ్లిన కూరగాయలు

లక్ష్మీపురం పండ్ల మార్కెట్ రోడ్డుపై పారబోసిన పాడైన పండ్లు



అధ్వానంగా కూరగాయలు, పండ్ల మార్కెట్లు

వరంగల్ లక్ష్మీపురంలోని కూరగాయలు, పండ్ల మార్కెట్లు అధ్వానంగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన వర్షానికి మార్కెట్లలోని పరిసరాలు చిత్తడిగా మారాయి. దాంతో వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుళ్లిపోయిన కూరగాయలు, పండ్లను మార్కెట్ ఆవరణల్లోనే పారపోస్తున్నారు. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, వరంగల్

కుళ్లిపోయిన కూరగాయలను తింటున్న పశువు





రోడ్డుపక్కన నిలిచిన వరదనీరు

అపరిశుభ్రంగా ఉన్న మార్కెట్ ఆవరణం





కూరగాయల మార్కెట్ ఆవరణలోనే నిలిపిన వాహనాలు

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 30న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. లష్కర్ బజార్‌లో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, కొత్తూరు, కేసీఆర్ మొదటి గేట్ ప్రాంతంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై హర్షం



మడికొండ: వర్ధన్నపేట నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు చిత్రపటాలకు మడికొండ చౌరస్తాలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, బైరి లింగమూర్తి, గుర్రం జ్యోతిఅమర్‌నాథ్, కొప్పుల నవీన్‌యాదవ్, శ్రీనివాస్, వస్కుల బాబు, మల్లికార్జున్, వస్కుల శివనాగరాజ్, భిక్షపతి, కార్తీక్, దండిగం సదానందం, ముంజ రమేష్, కల్లెపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



వరంగల్ చౌరస్తా: పంటలకు మద్దతు ధర పెంపుపై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ వరంగల్ పోస్టాఫీస్ సెంటర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైరి నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నం సతీష్ షా, నాయకులు సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, బాకం హరిశంకర్, బుద్దె శ్రీనివాస్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునరెడ్డి, గడ్డల కుమార్, మాచర్ల దీన్‌దయాళ్, బైరి శ్యామ్, ఆడెపు వెంకట్, రాజు, రైతులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్, సుబేదారి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతి తిరుపతిరెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ -143 హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ్‌పాల్‌రెడ్డి, వీరేందర్, శంకర్, మహేందర్, మైసయ్య, సంజీవ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ముగింపు



ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ముఖ్యఅతిథిగా వరంగల్ తహసీల్దార్ ఎండీ.ఇక్బాల్ హాజరై శిక్షణార్థులకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, బొలిశెట్టి కమలాకర్, మండల నరసింహారాములు, హెచ్‌ఎం రామకృష్ణారెడ్డి, రావుల బాలరాజు, రజిత, పాషా, ప్రేమలత, సానం మౌనిక, అడప జ్యోతి, నారాయణ పాషా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి

● హనుమకొండ డీఈఓ వాసంతి



ప్రచారజాతాను ప్రారంభిస్తున్న డీఈఓ వాసంతి

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలని హనుమకొండ జిల్లా డీఈఓ డి.వాసంతి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట ప్రచారజాతాను జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరి బడి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దామని విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. రెండుజతల స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం అందజేస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులున్నారని చెప్పారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీ పెండెం రాజు, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్‌కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రవీందర్‌రాజు, జనరల్ సెక్రటరీ పెండెం రాజు, బాధ్యులు విద్యాదేవి, జ్యోతి, చంద్రయ్య, సీహెచ్.లింగారావు, మోజెస్, ప్రసన్నానంద్, సదానందం, బ్రహ్మచారి, మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకోటి రాజు

ఖిలా వరంగల్: ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు డిమాండ్ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా రేషన్ డీలర్లతో కలిసి వరంగల్ ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను గురువారం సందర్శించారు. ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు సరఫరా అవుతున్న రేషన్ బియ్యం తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే గౌరవ వేతన సాధన కోసం ప్రభుత్వానికి సమ్మె నోటీసులు అందజేసి సమ్మెకు దిగుతామని పేర్కొన్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు సంపత్‌రావు, వేణు, శ్రీనివాస్, చిన్న, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ మహాసభలు విజయవంతం

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సాయి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 26నుంచి 28వ తేదీ వరకు జరిగిన ఎంసీపీఐ ప్రథమ మహాసభలు విజయవంతమయ్యాయని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ తెలిపారు. వరంగల్ వెంకట్రామ జంక్షన్‌లోని ఎంసీపీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభలకు 16 జిల్లాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారని తెలిపారు. సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు. కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్.చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మోర్తాల చందర్‌రావు, సింగతి సాంబయ్య, పానుగంటి నరసయ్య, మాదం తిరుపతి, మాడిశెట్టి అరుణ్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా తాటికొండ రవి, సంద గణేష్, మాలోతు రాజేష్ నాయక్, పెద్ది సూరి, శేఖర్, కోఆప్షన్ సభ్యుడు బాబు ఎన్నికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

ప్రత్యామ్నాయ స్థలం చూపించాలి



చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న నాయకులు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ చౌరస్తాలో తొలగించిన కూరగాయల చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపించి, వారిని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు చౌరస్తాలోని నేతాజీ పార్కు స్థలంలో కూరగాయలు అమ్ముకుంటున్న చిరు వ్యాపారులను పార్టీ నాయకులు గురువారం కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా సుమారు 50 నిరుపేద కుటుంబాలు కూరగాయలు, బట్టలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాయని తెలిపారు. పేదలకు ఉపాధి చూపించాల్సిన ప్రభుత్వమే ప్రత్యామ్నాయం చూపించకుండా తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొడుగు వెంకట్, ఉప్పలయ్య, యాకూబ్, సాంబయ్య, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

హసన్‌పర్తి: ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు అందించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి డిమాండ్ చేశారు. 2వ డివిజన్ గుండ్లసింగారంలో పార్టీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ఏళ్ల తరబడి నిరుపేదలు పోరాడుతున్నారని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. సీపీఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తిని సదానందం, నాయకులు రాంగోపాల్‌చారి, కట్కూరి కృష్ణ, హరికృష్ణ, మాలోతు మంగ, నరేందర్, రజిత, రాణా, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోట భిక్షపతి

15 నుంచి బ్రహ్మోత్సవాలు

హన్మకొండ: హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని నాగరాజరాజేశ్వర స్వామిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసమని దేవాలయం చైర్మన్ కుదూరు అనిల్ రెడ్డి, ఆలయ అర్చకుడు గొడవర్తి జీవన్ శర్మ తెలిపారు. ఈమేరకు జూన్ 15 నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తై 18 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూన్ 15 నుంచి మూడు రోజుల పాటు అష్టాదశ వార్షిక త్రయాహ్నిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యదర్శి ఇ.కొండల్ రావు, కోశాధికారి పి.విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు ఎస్.సురేందర్, సభ్యులు వరప్రసాద్, సదానందరావు, పబ్బ రవీ చందర్, కక్కర్ల రమేష్, వీర రమేష్, సారయ్య పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

మధుమూర్తి సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ

కాజీపేట అర్బన్: నిట్ వరంగల్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 38 ఏళ్లుగా ప్రొఫెసర్ కె.మధుమూర్తి అందించిన సేవలు అభినందనీయమని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ అన్నారు. మధుమూర్తి ఉద్యోగ విరమణ సందర్భంగా న్యూ ఫ్యూయల్స్ అండ్ అడ్వాన్స్‌మెంట్ పేరిట నిట్‌లోని సెమినార్ హాల్ కాంప్లెక్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన రెండురోజుల వర్క్‌షాప్‌ను బిద్యాధర్ సుబుదీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. నిట్‌లో మెకానికల్ విభాగ అభివృద్ధికి అత్యుత్తమ బోధనకు మధుమూర్తిని ఇటీవల ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడిగా నియమించడం నిట్‌కు దక్కిన ప్రత్యేక గౌరవమని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు రవికుమార్, వేణు, వినోద్, మధుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు తరలిస్తే చర్యలు



డ్రైవర్‌తో మాట్లాడుతున్న ఏసీపీ

ఖిలా వరంగల్: వాహనాల్లో నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ హెచ్చరించారు. సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు వరంగల్ వెంకట్రామ జంక్షన్‌లో మిల్స్‌కాలనీ ఎస్సైలు శ్రీకాంత్, సురేష్‌తో కలిసి గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తరలిస్తున్నట్లు అనుమానం వస్తే ప్రజలు ఫిర్యాదు చేయాలని, లేదా 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నాయిని



హసన్‌పర్తి: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తోందని అన్నారు. అనారోగ్య సమస్యలతో సతమతం అవుతూ నాణ్యమైన వైద్యం కోసం పరితపించే పేదలకు ఎల్‌ఓసీ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందిస్తున్నట్లు వివరించారు. విద్య, వైద్య సమపాళ్లుగా, అందరికీ అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. 93 మంది లబ్ధిదారులకు రూ.37,43,500 ల చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే నాయిని వివరించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

హసన్‌పర్తి: పేదల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు పెద్దపీట వేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన జిత్ర సదానందానికి మంజూరైన సుమారు రూ.1.36 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి పాల్గొన్నారు.

సమస్యలు ప్రస్తావించినప్పుడే పరిష్కారమవుతాయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హన్మకొండ అర్బన్: సంఘాలు తమ సమస్యలు ప్రస్తావించినప్పుడే పరిష్కార మార్గాలు లభిస్తాయని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. టీజీఓ నేత, పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి దాసరి మురళీధర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ హనుమకొండలోని మయూరి గార్డెన్స్‌లో గురువారం జరిగింది. టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై వచ్చే నెల 2వ తేదీన సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని అన్నారు. అనంతరం మురళీధర్‌రెడ్డిని వరంగల్, హనుమకొండ జిల్లాల అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, టీజీఓ రాష్ట్ర కోశాధికారి ఉపేందర్ రెడ్డి, కారం రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణారెడ్డి, టీజీఓ నాయకులు ఆకవరం శ్రీనివాస్, టీజీఓ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫణికుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పేద కుటుంబానికి చేయూత

హసన్‌పర్తి: భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న ఓ వితంతువుకు కౌండిల్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ (కేఏఎన్ఏ) ప్రతినిధులు చేయూతనిచ్చారు. ఈమేరకు ఆమెకు రూ.20 వేల విలువైన కుట్టు మిషన్‌ను గురువారం అందజేశారు. హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన కూనూరు స్వప్న భర్త శ్రీధర్ నెల రోజుల క్రితం మృతి చెందాడు. పేదరికంతో కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఉన్న స్వప్న పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం జనగాం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు, తెలంగాణ గౌడ సంఘం నాయకులు ఈవిషయాన్ని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులకు తెలపగా, చేయూతనందించారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

హన్మకొండ: డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నానని 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత అన్నారు. హనుమకొండలోని భవానినగర్, ఇందిరానగర్‌లలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భవానిమాత ఆలయ అధ్యక్షుడు గుడి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి దేశిని రాజమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒంటేరు సత్యపాల్ రెడ్డి, ఇందిరానగర్ దొంగరి శ్రీనివాస్, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ శివప్రసాద్, భవానినగర్, ఇందిరానగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు అనేక పథకాలు

కాజీపేట: అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల అభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చాణిక్య అన్నారు. కాజీపేట ట్రిబుల్ ఎస్ కాంప్లెక్స్ ఆవరణలో ఇ-శ్రమ్ కార్డులు, లేబర్ కార్డులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరంగల్ సర్కిల్ అధికారి రాజకుమారి, షెడ్యూల్డ్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక విభాగం అధ్యక్షుడు యమడాల హనుకాంత్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

కాజీపేట: ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. కాజీపేట పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన మండల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి అధికారులను కార్యకర్తలు కలిసి ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. మండల పార్టీ కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, తొట్టె మల్లేశం, జంపాల రమేష్, నిఖిల్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో పూజలు

వరంగల్ చౌరస్తా: మంత్రి కొండా సురేఖ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ బట్టల బజార్‌లోని బాల వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో నాయకులు గోపాల్ నవీన్ రాజు, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కత్తెరశాల వేణుగోపాల్, మడిపల్లి కృష్ణ, జారతి రమేష్, ఆకుతోట శిరీష్, సురేష్, బస్వరాజు కుమారస్వామి, సుధాకర్, తోట వేణు, కురిమిళ్ల సంపత్, చిట్టిమల్ల రమేష్ బాబు, మబ్బు ప్రవీణ్ పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్‌లో అక్రమాలు అవాస్తవం

వరంగల్ చౌరస్తా: వరంగల్ కాకతీయ కోల్డ్ స్టోరేజ్, హైటెక్ కోల్డ్ స్టోరేజీలలో అక్రమాలు జరిగినట్లుగా వివిధ వాట్సాప్ గ్రూప్‌ల్లో వచ్చిన కథనాలు అసత్యాలని యజమానులు ఒక ప్రకటనలో తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, సదరు బ్యాంకు వెల్లడించిన విధంగా తనిఖీలు చేస్తే వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. రైతుల లబ్ధి కోసమే పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సందేహాలున్నా నేరుగా కోల్డ్ స్టోరేజ్ యజమాన్యాన్ని సంప్రదించాలని కోరారు.

ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం

నయీంనగర్: ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తి, ఆనందం ఉన్నాయని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోట సురేష్ అన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ హనుమకొండ ఆధ్వర్యంలో నయీంనగర్‌లో నిర్వహిస్తున్న చలివేంద్రంలో గురువారం మజ్జిగ, చల్లని నీరు, పులిహోర ఉచితంగా పంపిణీ చేశారు.

టీజేఎఫ్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఖిలా వరంగల్: ఈనెల 31న హైదరాబాద్‌లోని జలవిహార్ ఆడిటోరియంలో జరగనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25వ వసంతాల మహాసభ వాల్‌పోస్టర్లను ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మిట్ట నవనీత్, కార్యదర్శి నీలం శివతో కలిసి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బండి రవి, పూర్ణచందర్, కమటం వేణుగోపాల్, ఎండీ.అమీర్, ప్రభాకర్, కృష్ణ, హరినాథ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద 190 గ్రాముల శుద్ధి చేసిన ఎండు గంజాయి లభించిందని సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ కొత్త పార్కింగ్ వైపు ఎస్సై లవన్ కుమార్ పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు చేతిలో సంచితో కనిపించారు. వెంటనే ఆ యువకులకు ఆపి బ్యాగు తనిఖీ చేయగా గంజాయి లభించింది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల్ గ్రామానికి చెందిన క్యాటరింగ్ వర్కర్ ప్యాగ నిఖిల్, మందమర్రి బస్టాండు ప్రాంతానికి చెందిన లారీ క్లీనర్ గొర్ల రాజేష్ గంజాయి విక్రయించడానికి వచ్చి పట్టుబడినట్లు సీఐ వివరించారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాల చోరీ నిందితుడి అరెస్ట్

మడికొండ: ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్ తెలిపారు. మడికొండ శివారులోని పెద్దమ్మ దేవాలయం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా దేశాయిపేట గ్రామానికి చెందిన పాలకుర్తి రాకేష్ అనుమానాస్పదంగా కనిపించడంతో విచారించారు. అతడి నుంచి 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనలో గొడవ

హసన్‌పర్తి: ముచ్చర్లలో బొడ్రాయి ప్రతిష్ఠాపనలో రెండు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అంబేడ్కర్ విగ్రహం వద్ద బొడ్రాయి ప్రతిష్ఠించుకుంటామని ఓ వర్గం, గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేస్తామని మరో వర్గం పట్టుబట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, పోలీసులు జోక్యం చేసుకుని శాంతింపజేశారు

ప్రమాదానికి గురైన ప్రయాణికులు

వరంగల్ చౌరస్తా: బస్సు దిగబోతూ అదుపు తప్పి టైర్ కిందపడటంతో ఒక కాలు నుజ్జునుజ్జయిన సంఘటన వరంగల్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. కేసముద్రం మండలం నారాయణపూర్ చెరువుకట్ట తండాకు చెందిన జాటోతు అచ్చు, అతడి భార్య లక్ష్మి కలిసి హనుకొండకు వెళ్లి తిరుగు ప్రయాణంలో హనుమకొండ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు ఎక్కి వరంగల్ బస్ స్టేషన్‌లో దిగుతున్న క్రమంలో ప్రమాదం జరిగింది.

పోలీసుల ఓవరాక్షన్

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పోలీసుల ఓవరాక్షన్ ఇద్దరు యువకుల ప్రాణాలకు మీదికి వచ్చింది. హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ నుంచి బుద్ధభవన్‌కు వెళ్లే దారిలో గురువారం రాత్రి హనుమకొండ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా, టైలర్‌స్ట్రీట్‌కు వెళ్లేందుకు ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తున్నారు. వారిని పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా, భయాందోళనకు గురైన ఆ యువకులు బైక్ ఆపకుండా వెళ్లేందుకు యత్నించారు. దాంతో ఎస్సై సమక్షంలో విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ తన చేతిలో ఉన్న లాఠీని వారిపై విసరగా, ఆ లాఠీ యువకుడికి బలంగా తగలడంతో ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను ఢీకొట్టి కిందపడిపోయాడు. దీంతో రెండు బైక్‌లపై ఉన్న యువకులకు గాయాలు కాగా, ఒక బైక్ నుజ్జునుజ్జయింది.